# పాపం! ఎమ్మెల్యే బావగార్లు, జావగారి పోయారు!!

కలిసొచ్చేకాలంలో నడిచివచ్చే బిడ్డ పుడుతాడన్న సామెత, ఇళ్లమంత్రి ఆదాల ప్రభాకరరెడ్డి విషయంలో అక్షరసత్యమైంది. సర్వేపల్లి, కోవూరు బావలు సోమిరెడ్డి, నల్లపరెడ్డి ఆదాలపైకి ఉమ్మడిగా ఎత్తిన కత్తి విరిగి వాళ్లచేతిలో పిడిమాత్రమే మిగిలిపోయింది. సంగం పాదయాత్ర పేరుతో దండకాల పర్వం, కోవూరు మార్కెటింగ్ కమిటీ అవినీతి, గుండె ఆపరేషన్ల పేరుతో ముఖ్యమంత్రి సహాయ నిధి దుర్వినియోగంలో ప్రసన్నపాత్రపై ముఖ్యమంత్రి నివేదిక తెప్పించు కున్నారట. గుండె జబ్బులకు కోవూరులో ముఖ్యమంత్రి సహాయ నిధి దుర్విని యోగంపై లోకాయుక్త కూడా విచారణ జరిపింది. ఎమ్మెల్యే ప్రసన్న సిఫార్సుల మేరకే తాము బాధితుల దరఖాస్తులను ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపా మని, అధికారులు వివరణ ఇవ్వడంతో, ఈ వ్యవహారంలో అధికార్ల ప్రమేయం లేదని లోకాయుక్త కూడా స్పష్టం చేసింది. ముఖ్యమంత్రి సహాయ నిధి విషయంలో కోవూరులో జరిగిన గోల్మాల్ కారణంగానే దాదాపు సంవత్సరం పాటు ఆ నిధి కింద జిల్లాలో ఎవరికీ డబ్బులు ఇవ్వ లేదు. ఒక్క కోవూరు నియోజక వర్గంలోనే గుండె జబ్బులు లేని వాళ్లకు సంపన్ను లకు, ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 50లక్షల రూపాయలకు పైగా పందారం చేశారు.

దీంతో పాపం ప్రసన్న మెత్తపడి పోయారు. నిన్న, మొన్నటి వరకు ఒకరిపై ఒకరు కత్తులు నూరుకున్న సర్వేపల్లి, కోవూరు బావలు ఇప్పుడు ఒకటి కావడం, మంత్రికి ఎసరు పెట్టాలని చూడటంపై కూడా ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారట. వీరిద్దరిని దృష్టిలో పెట్టుకొనే, జిల్లాలో మంత్రులను ఇబ్బందిపెట్టే ఎమ్మెల్యేల పట్ల కఠినంగా వ్యవహరి

ఉండటం, నెల్లూరులో రమేష్‌రెడ్డి కూడా ఆదాల గతంలో కొట్టిన దెబ్బలకు,

పట్టుకొని తిరుగుతున్నారు. కోవూరు నియోజక వర్గంలో మాత్రం ప్రసన్న

సుబ్బారెడ్డిపై ఆయన జోకులు గోవలోకి వెండిసవే.

షుగర్ ఫ్యాక్టరీ మేనేజింగ్ డైర బదిలీ ప్రతిపాదన విషయంలో ఎమ్మె ప్రసన్నకు, సామంతుకు మధ్య ఇప్పుడు కోల్డ్‌వార్ జరుగుతోంది. తనకు అను కూలుడైన అధికారిని ఎం.డి.గా తెచ్చు కోవాలన్న ప్రసన్న ప్రయత్నాలను సామంతు అడ్డుకొంటున్నారు.

## 'కోట'లో దూరిన ఆదాల చంద్రయ్యతో 'జంపాల'

అపాయింట్‌మెంట్ పూసుకుంటూ విశ్రాంతి తీసుకొంటుండడంతో 'బావ'లిద్దరూ జావ

ఇప్పుడిప్పుడే మంత్రి వర్గీయులను, బంధువర్గాన్ని నూటిపోటి మాటలతో చీద



వింజమూరు మండలం, బత్తినవారిపల్లి గ్రామంలో జరిగిన జన్మభూమి సభలో బంజరు భూమి పట్టాలిస్తున్న ఇళ్లమంత్రి ఆదాల ప్రభాకర రెడ్డి, ప్రక్కన ఉదయగిరి ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి వున్నారు.

స్తానని హెచ్చరించాడట. దీనికితోడు, సూళ్లూరుపేట, కావలి, ఉదయగిరి, గూడూరు ఎమ్మెల్యేలు ఆదాల వెంటే

గారి పోయారు. ఎమ్మెల్యే బావల తిరుగు బాటుతోనో ఏమోగానీ, ఆదాల మాత్రం జిల్లా మొత్తం మీద కాలికి బలపం

రింపుగా మాట్లాడుతున్నారట. ఆదాలపై కోపం ఆయన వర్గీయులపై చూపు తున్నారు. ఇటీవల ఒక సభలో సామంతు

ఇదిలా వుండగా బుధవారం నాడు గూడూరు డివిజన్ పర్యటనలో భాగంగా మంత్రి ఆదాల కోట గ్రామంలో రాష్ట్ర స్థాయి గ్రామ నాయకుడు నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిని కలిసి మంతనాలు జరపడం విశేషం. పార్టీ కార్యక్రమాల్లో ఇక నుంచి హుషారుగా పాల్గొంటానని చంద్రశేఖరరెడ్డి ఆదాలకు హామీ ఇచ్చా రట. గతంలో ఆదాల రెండు దఫాలు మంత్రిగా కోటలో పర్యటించినా, చంద్ర శేఖరరెడ్డి ఇంటికి పోకుండా ప్రసన్న అడ్డుకున్నాడు. పెద్దాయన తనపై చాడీలు చెప్పి ఆదాల మనసు విరిచేస్తాడన్న భయంతోనే చంద్రయ్యతో ఆదాల భేటీని ప్రసన్న అప్పట్లో అడ్డుకున్నాడు. పాలు కాయకుండానే పెరుగు చేసే మంత్రం తెలిసిన మాంత్రి కుడు కాబట్టే చంద్రశేఖరరెడ్డి అంటే ప్రసన్నకు అంత భయం. ఈ పరిస్థితుల్లో

తరువాయి 6వ పేజీలో




పులకం సరోజనమ్మ గారు

# సంస్మృతి

మా మేనత్త

## పులకం సరోజనమ్మగారు

(స్వర్గీయ లక్ష్మీ నారాయణరెడ్డి గారి భార్య)

మరణించి 6.1.2001 తేదితో సంవత్సరం గడిచింది.
మీరులేని లోటు మాకు ఎవ్వరూ తీర్చలేనిది.
మీ ఆప్యాయత, ఆదరణ, అభిమానం ఎన్నలేనివి.
మిమ్మల్ని సంస్మృతిస్తూ ...

మేనల్లుడు
**డా. ఓ. విజయనాథ్**
చండీఘర్

మేనకోడలు
**ఓ. వైదేహి**
కోలార్

తమ్ముడు - మరదలు
**ఓజిలి అబ్బాయి రెడ్డి - మంజుల**
అడ్వకేటు - మహబీబ్ పేట, నెల్లూరు

